REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 3-7-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 27

### కురుక్షేత్రంగా మారిన కేరళ ★ ★ ★

# ప్రజాబలముంటే ఎన్నికలకు భయమెందుకు?

## ఎన్నికలో, లేక గవర్నరుపాలనో తప్ప అన్యమార్గం లేదు

—o—

### కాంగ్రెస్ సముచిత నిర్ణయం: పార్టీ చరిత్రలో కమ్యూనిస్టుల కిదొక అగ్నిపరీక్ష!

ఒక కేరళ స్వతంత్ర శాసనసభ్యుడు కేరళలో నేడు కొనసాగుతున్న వుద్యమాన్ని కురుక్షేత్ర సంగ్రామంగా చక్కగా పోల్చాడు. ఈ ధర్మయుద్ధంలో అంతిమ విజయం కాంగ్రెసాది ప్రజాస్వామ్య ప్రతిపక్షాలదేనని బల్లగుద్ది చెప్ప వచ్చు.

కట్టకడకు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు కేరళకు సంబంధించి సముచితమైన వైఖరి నవలంబించింది కేరళలో ఎన్నికలు జరగడం తప్ప మార్గాంతరం లేదని తీర్మానం జేసింది. ప్రధాని నెహ్రూ కేరళనుండి తిరిగివస్తూ యిదే అభిప్రాయం వెలిబుచ్చారు. కాంగ్రెస్ అగ్రనాయకులందరూ స్వయంగా పరిస్థితులను గమనించి, అలాంటి పరిస్థితి ఏర్పడిందనే నమ్మకం కలిగిన అనంతరమే యీ నిర్ణయానికి రావడం జరిగింది. ప్రజా సోషలిస్టుపార్టీ, జనసంఘం వగైరా పార్టీలన్నీ యీ ధోరణిలోనే వున్నవి.

భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల సూచనను తిరస్కరించింది. కమ్యూనిస్టు ప్రభుత్వం అయిదేళ్లు అధికారంలో వుండితీరవలసిందేనన్నది.

ఉద్యమం తీవ్రతరంగా సాగుతున్నది. 30 తేది వరకు ఇరవై అయిదు వేలమంది అరెస్టు గావింపబడ్డారు. జైళ్లు పట్టినంతవరకు వుంచుకొని తక్కిన వారిని వదలివేయడం జరుగుతున్నది.

ప్రధాని నెహ్రూ కేరళ రాక ఎంతో పురస్కరించిందని, వారి సలహాలను పాటిస్తామని ప్రకటించి, వుద్యమాన్ని దెబ్బతీయదలచిన ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు ఆశాభంగం కలిగింది. ఇదంతా కాలయాపనకు జరుగుతున్న తంతు అని గ్రహించారు. విద్యాబిల్లుమీద చర్చలకు విద్యాసంస్థలవారిని పిలిస్తే వారు నిరాకరించారు. వుద్యమం ఆగనిదే పోలీస్ కాల్పులమీద విచారణ లేదనడంలోనే కమ్యూనిస్టుల మోసం వెల్లడైంది. "మమ్మల్ని కండ్లు కప్పిపుచ్చలేరు" అని ఒక్కమాట అనేశారు వుద్యమ నాయకుడు, 82 ఏండ్ల వృద్ధు పద్మనాభన్!

### ప్రధాని యదార్థ పరిస్థితులను గ్రహించారు

వుద్యమంలో విద్యార్థులను జొప్పించవద్దని, ఆఫీసుల పికెటింగు చేయవద్దని, ప్రయాణీకుల బస్సులను ఆపవద్దని సలహా యిచ్చిన ప్రధాని, రాష్ట్రంలో జరుగుతున్నది ప్రజావిప్లవమని గ్రహించారు. దీనికి ప్రజాస్వామ్యయుతమైన పరిష్కారమార్గం క్రొత్తగా ఎన్నికలు జరపడమేనన్నారు. పికెటింగు చేయ వద్దన్న ప్రధాని ప్రకటనకు సంతోషాన్ని వెలిబుచ్చిన కమ్యూనిస్టులకు ఎన్నికల సూచన పిడుగుపాటుగా తోచింది. నెహ్రూను పొగడిన కొద్ది క్షణాల్లోనే వారిని తెగడారు.

### కాంగ్రెస్ సముచిత నిర్ణయం

కేరళలో జరుగుతున్నది కేవలం విద్యాబిల్లుమీద జరుగుతున్న వ్యతిరేకోద్యమం కాదని, ఇది కేవలం కుల మతశక్తుల ప్రోత్సాహంతో జరుగుతున్న ఆందోళన కాదని కాంగ్రెస్ అగ్రనాయకత్వం గుర్తించింది. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగబద్ధంగా తీసుకో దగినచర్య క్రొత్తగా ఎన్నికలు జరపడమేనని తీర్మానించింది. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు గావించిన యీ తీర్మానం కేరళ కాంగ్రెస్ నాయకులకేగాదు, అందరికీ సంతృప్తి పరచింది. ఆలస్యంగానైనా, కేరళ విషయంలో సముచిత నిర్ణయం తీసుకున్నందుకు అందరూ సంతోషించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు తీర్మానంలో రాజ్యాంగ పరిస్థితిని వుదహరించడాన్ని బట్టి, కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం

—కొరవ 12 వ పేజీలో

## హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

నాగార్జున సాగరం ప్రాజెక్టు కర్యకేతుక సంఘవ్యవస్థ స్వరూపం, స్వభావంమార్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వానికి మధ్యకల అభిప్రాయభేదం సమసిపోలేదని తేలిపోయింది.

ప్రాజెక్టు కంట్రోలుబోర్డు పునర్ వ్యవస్థీకరణకు, ఇకముందు అది రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖక్రింద పనిచేయడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కొంతకాలం క్రిందట వెల్లడించారు. అంటే ఈబోర్డు ప్రస్తుతరూపంలో రద్దయి పోతుందని అందరూ భావించారు. కాని అలాంటి దేమీలేదు; మొందటినుంచీ ఈబోర్డు సలహా సంఘంగానే వుంటున్నది. ఇకముందుకూడా ఇలాగే వుంటుందని ఢిల్లీనుంచి ప్రకటన వెంటనే వెలువడింది.

ప్రాజెక్టు నిర్మాణబాధ్యత రాష్ట్రపబ్లిక్ వర్క్సుశాఖ వహించినప్పటికీ, ఖర్చు పూర్తిగా ఋణరూపంలో అయినప్పటికీ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వమే వహిస్తున్నది కాబట్టి, ఇంత బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మాణానికి విదేశీమారకం, భారీయంత్రాలు, ఉక్కువగైరా సరఫరాలు కావలసివుంటాయి కాబట్టిన్నీ, కేంద్రప్రభుత్వ సలహా సంప్రదింపులు ఎప్పటికప్పుడు లేకుండా రాష్ట్రప్రభుత్వం ముందుకుపోజాలదు. అలాంటప్పుడు, మొందటి రెండు రాష్ట్రాలమధ్య సహకారంతో ప్రాజెక్టునిర్మాణం నిరాటంకంగా జరిపించే వుద్దేశ్యంతో ఏర్పాటు చేయబడిన కంట్రోలుబోర్డును రద్దు ఎందుకు చేయరాదో తెలియదు.

రాష్ట్రప్రభుత్వం బోర్డును రద్దుచేయాలి, లేదా దానిపై రాష్ట్రప్రభుత్వానికి ఇతోధిక

—కొరవ 6.వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాఫీపొడి - వక్కపొడి

❖ కాపీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

